# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి : 01    సంచిక : 25    సోమవారం    13- 10 - 2025    పేజిలు : 4    వెల. 2 /-


# గూగుల్ రైడెన్‌తో రేపు ఒప్పందం

**2029 నాటికి విశాఖలో డేటా సెంటర్ పూర్తి**

**దేశంలోనే అతిపెద్ద డేటా హబ్‌గా విశాఖ**

**విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం**

**ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం**

**గత తప్పిదాలు పునరావృతం కానివ్వను**



అమరావతి, అక్టోబరు 12 గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో మంగళవారం ఒప్పందం చేసుకునేందుకు ఢిల్లీ వెళుతున్నానని, ఇది తన రాజకీయ జీవితంలో అపూర్వ ఘట్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 2029 నాటికి విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేస్తారని చెప్పారు. ఆదివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెడుతున్నామని, ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా గూగుల్ వంటి సంస్థలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో విశాఖపట్నం దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా మారబోతోందని అన్నారు. ఓ వైపు డేటా సెంటర్ మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విశాఖపట్నం రూపురేఖలు మారబోతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తుంటే వాటిని అడ్డుకునేందుకు కొందరు బెదిరింపులకు దిగడం ఫ్యాషన్‌గా మారిపోయిందన్నారు. నవంబరులో జరిగే పెట్టుబడుల సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు తెలిపారు.పార్టీలో సీనియర్లకు తగిన గౌరవం

పార్టీలో సీనియర్లకు తగిన గౌరవం కల్పిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో కొత్త తరాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, యువతరానికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించేందుకు పార్టీ కార్యాలయంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 15 ఏళ్లు సీఎంగా ఉండటం గొప్ప విశేషమని ప్రధాని తనకు ఫోన్ చేసి చెప్పినప్పుడు, మీరు 25 ఏళ్లు ప్రభుత్వాధినేతగా (ముఖ్యమంత్రి–ప్రధాని) ఉండటం ఇంకా గొప్ప విశేషమని మోదీకి చెప్పానని అన్నారు. రాష్ట్రంలో వైకుంఠపాళి విధానం వల్ల కొన్నిసార్లు అధికారానికి దూరమయ్యానని చెప్పారు. తాను అధికారానికి దూరంగా ఉండటంలో ప్రజల తప్పు లేదని, తానే కొన్ని జాగ్రత్తలు తీసుకుని ఉంటే బాగుండేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం బాగుండాలనే ఉద్దేశంతో పరిపాలన చేశానే తప్ప మరేదీ ఆలోచించలేదని, ఇప్పుడు పరిపాలనతో పాటు రాజకీయం కూడా చేస్తున్నానని అన్నారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నానని తెలిపారు.



## యువత.. పాతికేళ్ల భవిత కోరుతున్నారు

అమరావతి, అక్టోబరు 12 జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. ఏపీ యువత పాతికేళ్ల భవిష్యత్ కోరుతున్నారని.. ఉచితాలు, సంక్షేమ పథకాలు కాదని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. 2018 అక్టోబరు 12న పవన్ ఉత్తరాంధ్ర పర్యటనలో కొందరు యువకులతో భేటీ నిర్వహించి చర్చలు జరిపారు. అప్పటి ఫొటోను పౌరసరఫరాల మంత్రి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తాజాగా పోస్టుచేశారు. దానిని పవన్ ట్యాగ్ చేస్తూ.. 'ఏపీలో యువత సంక్షేమ పథకాలు, ఉచితాలు అడగడం లేదు. పాతికేళ్ల భవిష్యత్‌ను అడుగుతున్నారు. అందుకే తరచూ వారిని కలుస్తూ వారి కలలను నిజం చేసేందుకు కృషిచేస్తున్నా' అని ట్వీట్ చేశారు. ఇది సర్వత్రా చర్చకు దారితీసింది.

## 24న సీఎం గల్ఫ్ పర్యటన



సీఎం చంద్రబాబు ఈ నెల 24 నుంచి రెండు రోజుల పాటు గల్ఫ్ దేశాలలో పర్యటించనున్నారు. తొలుత దుబాయ్, తర్వాత అబుధాబిలలో పర్యటించనున్న ఆయన.. అక్కడి ప్రవాసాంధ్రులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. పీ–4 సహా పెట్టుబడులపై వారితో చర్చించనున్నారు. ముఖ్యమంత్రి గల్ఫ్ పర్యటనకు కేంద్రం అనుమతిచ్చింది. అదేసమయంలో ప్రవాసులతో భేటీకి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ముందుకు వచ్చింది. ఇదిలావుంటే, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ నెల 16 నుంచి గల్ఫ్ దేశాల్లో పర్యటించాలని భావించారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాల్లోని ప్రవాసీ మలయాళీలను కలుసుకోవాలని నిర్ణయించారు. విశ్వవ్యాప్తంగా ఉన్న కేరళ ప్రవాసీయులలో మలయాళీ భాష వ్యాప్తి, వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించేందుకు ఆయన ఈ పర్యటనకు సిద్ధమయ్యారు. అయితే.. కేంద్రం ఆయనకు అనుమతులు నిరాకరించింది.

# నకిలీ మద్యంపై సిట్ త్వరలోనే కుట్ర బయటపడుతుంది: సీఎం



అమరావతి, అక్టోబరు 12 నకిలీ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది సాధారణంగా జరిగిన నేరం కాదని... భారీ కుట్ర ఉందని తెలిపారు. కుట్రదారులెవరో త్వరలోనే బయటపడుతుందని అన్నారు. ఇందులో దిగ్భ్రాంతికరమైన అంశాలు వెలుగు చూసే అవకాశముందని తెలిపారు. ఆదివారం సాయంత్రం ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో కొత్త యాప్‌ను ఆవిష్కరించారు. మద్యం సీసాపై ఉన్న బార్ కోడ్‌ను యాప్ ద్వారా స్కాన్ చేస్తే ఆ సీసా ఉత్పత్తి నుంచి అమ్మకం వరకు అన్ని వివరాలు తెలుస్తాయని... కోడ్ స్కాన్ కాకపోతే అది నకిలీగా నిర్ధారణ అవుతుందని వివరించారు. ఈ యాప్ పనిచేసే తీరుపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. మరిన్ని వివరాలు చంద్రబాబు మాటల్లోనే..గత ప్రభుత్వ పాపం...నకిలీ మద్యం అనేది కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్య. 2019–24 మధ్య నకిలీ మద్యంప్రారంభమైంది. దాంతోపాటు గంజాయి, డ్రగ్స్ కూడా విచ్చలవిడిగా విస్తరించాయి. వాటిపై ఈ ప్రభుత్వం ప్రక్షాళన ప్రారంభించింది. 'ఈగల్' ద్వారా గంజాయిని నియంత్రించాం. వైసీపీ ప్రభుత్వంలో డిస్టిలరీలను బలవంతంగా లాక్కున్నారు. నచ్చిన బ్రాండ్లు అమ్ముకున్నారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు లేకుండా చేశారు. వాటన్నిటిపై మేం వచ్చాక విచారణ ప్రారంభించాం. అయినప్పటికీ భయం లేకుండా నకిలీ మద్యమంటూ బరితెగించారంటే దీని వెనుక కుట్ర ఉందని అర్థమవుతోంది. నేరస్థులు ఎవరైనా సరే, ఎలాంటి ముసుగు కప్పుకొన్నా, ముసుగు తొలగించి కొరడా ఝులిపిస్తాం!ఈ పరిస్థితి ఇదే తొలిసారి... నేను సీఎంగా 15ఏళు పూర్తిచేసుకున్నా. 15ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. మొత్తం టీడీపీ ప్రభుత్వం 22ఏళు అధికారంలో ఉంది. కానీ, ఎప్పుడూ చూడని వింత ధోరణి ఇప్పుడు కనిపిస్తోంది. 1995 నుంచి ఇప్పటిదాకా నేను సీఎంగా ఉన్నప్పుడు ఎన్నడూ నకిలీ మద్యం చూడలేదు. దాని గురించి మాట్లాడాల్సిన అవసరం రాలేదు. ఇప్పుడు వైసీపీ వల్లే ఆ పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వంలో నాణ్యత లేకపోవడం, ధరలు పెంచడం వల్ల పక్క రాష్ట్రాల మద్యం రాష్ట్రంలోకి వచ్చింది. మేం ఇవన్నీ నియంత్రించాం. ములకలచెరువు ఘటనలో 16 మందిని, ఇబ్రహీంపట్నం ఘటనలో ఏడుగురిని అరెస్టు చేశాం. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు మా పార్టీకి చెందినా చర్యలు తీసుకున్నాం. ములకలచెరువు నకిలీ మద్యం బయటపెట్టిందే మా ప్రభుత్వం. దాని లోతుల్లోకి వెళ్లేకొద్దీ షాకింగ్ విషయాలు తెలుస్తున్నాయి. త్వరలో అవి బయటపెడతాం.

# బీజేపీ, జేడీయూలకు చెరి నూటొక్క సీట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 12: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్‌డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటు ఆదివారం ఖరారయింది. మొత్తం 243 స్థానాలకుగానూ ప్రధాన పార్టీలైన జేడీయూ, బీజేపీ చెరి 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్) 29 సీట్లలో, మరో కేంద్ర మంత్రి జితన్ రాం మాంఝీ నేతృత్వంలోని హిందుస్థానీ ఆవాం మోర్చా (సెక్యులర్) ఆరు చోట్ల, ఇంకో కేంద్ర మంత్రి ఉపేంద్ర కుశ్వాహాకు చెందిన రాష్ట్రీయ లోక్‌మోర్చా ఆరు స్థానాల్లో పోటీ చేయనున్నాయి. సీట్ల పంపకం ఖరారయినట్టు కేంద్ర మంత్రి, బీజేపీ బిహార్ ఇన్‌ఛార్జి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్న బీజేపీ సెంట్రల్ కమిటీ సమావేశంలో సీట్ల సర్దుబాటుకు ఆమోదం లభించిందని తెలిపారు. బీజేపీ కన్నా జేడీయూ ఎక్కువ సీట్లలో పోటీ చేయకుండా ఉండడం ఇదే ప్రథమం కావడం గమనార్హం. బీజేపీ కన్నా జేడీయూ కనీసం ఒక్క సీటులోనయినా అదనంగా అభ్యర్థిని నిలబెడుతుందని తొలుత ఊహాగానాలు వ్యాపించినా రెండు సరిసమాన స్థానాల్లో పోటీ చేయనుండడం విశేషం. గత ఎన్నికల్లో జేడీయూ 115 సీట్లలో, బీజేపీ 110 స్థానాల్లో పోటీ చేశాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ..జేడీయూ కన్నా ఒక్కస్థానం అ?ధికంగా ఉండేటట్టు సర్దుబాటు చేసుకుంది. ఇది జేడీయూ ప్రాబల్యం తగ్గుదలకు, బీజేపీ ప్రాధాన్యం పెరుగుదలకు సూచిక అని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. చిరాగ్, మాంఝీ,



కుశ్వాహాలు మరిన్ని సీట్ల కోసం గట్టిగా బేరసారాలు చేసినప్పటికీ పెద్దగా ఫలించలేదు. చివరకు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారని దేవేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. నేడు మహా కూటమి చర్చలు

సీట్ల పంపకాలపై మహాగట్‌బంధన్ భాగస్వామ్య పార్టీల మధ్య సోమవారం చర్చలు జరిపే అవకాశం ఉంది. కోర్టులో జరిగే విచారణకు హాజరయ్యే నిమిత్తం ఆర్జేడీ నాయకులు లాలు ప్రసాద్, తేజస్వీ యాదవ్‌లు ఇప్పటికే ఢిల్లీ

చేరుకున్నారు. ఈ సందర్భంగా సీట్ల సర్దుబాటుపై కూడా చర్చలు జరిగే అవకాశాలు ఉన్నట్టు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 70 స్థానాలు కేటాయించగా కేవలం 19 సీట్లలోనే గెలిచింది. అందువల్ల ఈసారి ఆ పార్టీకి సీట్లు తగ్గిస్తారని, 50కి మించకపోవచ్చన్న అంచనాలు ఉన్నాయి. గత రెండు రోజులుగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా వివిధ పార్టీలతో చర్చలు జరుపుతున్నారు. మహాకూటమిలో కొత్త పార్టీలు చేరాయని, వాటికి సీట్లు ఇవ్వాల్సి ఉన్నందున చర్చల్లో జాప్యం జరుగుతున్నట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ చెప్పారు. అభ్యర్థుల పేర్లతో పాటు, ఉమ్మడి ఎలక్షన్ మేనిఫెస్టోను కూడా ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది. న్యూఢిల్లీ, అక్టోబర్ 12: ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, ఆ పార్టీ బహిష్కృత నేత తేజ్ ప్రతాప్ యాదవ్.. తన తమ్ముడు తేజస్వి యాదవ్‌ను ఎక్స్‌లో అన్‌ఫాలో అయ్యారు. ఇప్పటికే తన అక్కలు మీసా యాదవ్, హేమా యాదవ్‌లను అన్‌ఫాలో చేశారు. తేజ్ ప్రతాప్ యాదవ్ ఓ మహిళతో ఎప్పటి నుంచో రిలేషన్‌షిపలో ఉన్నానని పోస్ట్ చేయడం ఇటీవల వివాదాస్పదమైంది. పార్టీ నైతిక విలువలు ఉల్లంఘించినందుకు ఆయన్ను పార్టీ, కుటుంబం నుంచి బహిష్కరిస్తున్నట్లు లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఆర్జేడీ నుంచి సస్పెన్షన్‌కు గురైన తేజ్ ప్రతాప్ కొత్తగా జనశక్తి జనతాదళ్(జేజేడీ) పార్టీని ప్రారంభించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను మహువా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నానని, తమ పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్ 13న ప్రకటిస్తానని చెప్పారు. తేజ్ ప్రతాపకు గతంలో బిహార్ మాజీ సీఎం దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యతో వివాహమైంది. ఆ తర్వాత వీరిద్దరి మధ్య విభేదాలు రావడంతో విడిపోయారు. ప్రస్తుతం వీరి విడాకుల కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది

# నెస్ట్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం -డాక్టర్ పుల్లారావు

## డాక్టర్ నితీష్,, స్నేహ రెడ్డి



**నల్గొండ అక్టోబర్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్** నల్లగొండ పట్టణంలో చిన్నారులకు కార్పొరేట్ స్థాయి వైద్యం, అత్యాధునిక సదుపాయాలతో అందించడమే మా నెస్ట్ న్యూ బ్రాన్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మా లక్ష్యమని డాక్టర్ నితీష్, డాక్టర్ స్నేహ అన్నారు.

ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నెస్ట్ న్యూ బ్రాన్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆదివారం అనురాగ్ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ హాస్పిటల్లో నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందితో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ స్థాయి చిన్నపిల్లల హాస్పిటల్ ను నల్లగొండలో ప్రారంభించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు రక్త సేకరణ, స్కానింగ్, ఆక్సిజన్, బరువు పెంచడం వంటి అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించి చిన్నారుల కు ప్రాణ రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. పుల్లారావు మాట్లాడుతూ విదేశాల్లో వైద్యం అందించి హైదరాబాదులో ఉండకుండా నల్లగొండలో స్థిరపడి ఇక్కడే హాస్పిటల్ నిర్మించి పిల్లలకు వైద్య సేవలు అందించడం గర్వకారణం అన్నారు. వీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. నూతన టెక్నాలజీ తో నిర్మించిన ఈ హాస్పిటల్ లో అత్యవసర, సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మాజీ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, డాక్టర్లు రమేష్, సుబ్బారావు, నితీష్, విశ్వ జ్యోతి, రాఘవేంద్ర రెడ్డి, కీర్తి, రవికుమార్, వీరారెడ్డి, ఐఎంఏ నీలగిరి డాక్టర్లు, పేరా మెడికల్ సిబ్బంది, శశి ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్- 2 కు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ గా నామకరణం

## -రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 12 :** సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా,
మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ -2 ప్రాజెక్టుకు రాం రెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి ) 2 గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోను
ఇస్తామని చెప్పారు .అంతేకాక ఎస్ ఆర్ ఎస్ పి లో పూడికతీత ,కాలువల లైనింగ్ పనులను చేపడతామన్నారు .రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి , స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు, పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు.
మాజీ మంత్రి జానారెడ్డి,
ఎం ఎల్ సి శంకర్ నాయక్,
ఎం ఎల్ సి అద్దంకి దయాకర్,
కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనమనేని సాంబశివరావు,
ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,
సత్తుపల్లి ఎం ఎల్ ఏ రాగమయి,
తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ , గ్రామ పార్టీ నాయకులు , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలం కబ్జా అంటూ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం: ప్రతాప్ సింగ్

**-కాలనీ వాసుల్లో చిచ్చు పెడుతున్న రాజకీయ నాయకులు**

**-గత మూడు దశాబ్దాలుగా ఓం విహారి కాలనీ అభివృద్ధికి పాటుపడ్డా...**



**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 12 :** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెం: 102 లోని ఓం విహార్ కాలనీ లేఔట్ లో పేర్కొన్న సుమారు 730 గజాల పార్క్ స్థలం కేటాయించడం జరిగిందని, ఇందులో గత కొన్ని సంవత్సరాలుగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఓం విహార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ 1109/ 2002 ఏర్పాటు చేసుకొని కాలనీ సంక్షేమ, కాలనీ అభివృద్ధి మౌలిక వసతులను కమిటీ ద్వారా ఎన్నో సాధించుకున్నామని అధ్యక్షుడు గుగులోత్ ప్రతాప్ సింగ్ తెలిపారు.2019లో తాను అధ్యక్షుడు అయిన తర్వాత ఎన్నో ఆధ్యాత్మిక సాంఘిక కార్యక్రమాలు నిర్వహించామని పార్కు స్థలాన్ని సంరక్షిస్తూ దాని అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. నేడు కొంతమంది రాజకీయ స్వలాభానికై కాలనీవాసుల మధ్య చిచ్చు పెడుతూ 122 / 2020 ఓం విహార కాలనీ నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని, కొంతమంది కాలనీవాసుల మధ్య విభేదాలు సృష్టిస్తూ ఏకపక్ష నిర్ణయంతో కాలనీలోని పార్క్ స్థలాన్ని వారి కబంధ హస్తాల్లోకి తీసుకొని, కమిటీని విచారించకుండా చేసే పనులను ప్రశ్నించిన తనపై దాడికి చేయబడమే కాకుండా, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తాను ఒక గిరిజన బిడ్డనిని అధ్యక్ష పదవిలో ఉండడం జీర్ణించుకోలేక కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో పార్క్ స్థలాన్ని కబ్జా చేస్తున్నానంటూ తనపై బురదజల్లే ప్రయత్నం చేయడమే కాకుండా తన పై దాడికి పాల్పడడం మరియు వ్యక్తిగత ఉద్యోగ విషయాల్లో జోక్యం చేసుకొని తన పరువుకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నవారిపై ప్రతాప్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓం విహార్ కాలనీలోని సంరక్షణ లక్ష్యం... ఓం విహార కాలనీ అభివృద్ధి, పార్కుల సంరక్షణ తన లక్ష్యమని తనపై ఎంతమంది ఎన్ని ఆరోపణ చేసిన కాలనీవాసుల మధ్య ఉంటూ కాలనీ అభివృద్ధి, పార్కుల సంరక్షణ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వారంతా ఒక కుటుంబంగా సోదర భావంతో ఉండాలని, కాలనీ వ్యవహారాల్లో రాజకీయం చేయొద్దని అన్నారు.

# హబ్సిగూడ లో పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 12 :** ఈరోజు హబ్సిగూడ గాంధీ గిరిజన బస్తి కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించిన మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా),సీనియర్ నాయకులు రాజు నాయక్ ,హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , డివిజన్ కార్యదర్శి సుమన్ నాయక్, లింగా నాయక్, ఆశావర్కర్లు లక్ష్మి , ఆర్.పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషితో వ్యాపార రంగంలో రాణించాలి-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, అక్టోబర్ 12 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )**
నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించి స్వయంకృషితో వ్యాపార రంగంలో రాణిస్తున్న తారా టీ స్టాల్ యాజమాన్యం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో నూతనంగా అన్ని హంగులతో ఏర్పాటు చేసిన తారా టీ స్టాల్ అండ్ బేకర్స్ రెండవ బ్రాంచ్ ను నిర్వాహకులు అజార్ బాబాతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కోదాడలో గత అనేక సంవత్సరాలుగా తారా టీ స్టాల్ అండ్ బేకర్స్ యాజమాన్యం వారు ప్రజలకు నమ్మకమైన సేవలందిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందారాని ఇదే నమ్మకంతో వినియోగదారులకు సేవలు అందించి వ్యాపారాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. తార టీ స్టాల్ యజమాని అజార్ బాబా తాను ఉపాధి పొందుతూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని వారు తెలిపారు. త్వరలో హుజూర్నగర్ లో సైతం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ 15 వార్డు కౌన్సిలర్ ఎస్.కె షఫీ, అతోహర్, సోయల్, పాశి, అసిఫ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంటెస్ట్ కార్పోరేటర్




**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 12 :** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ, ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని 46 డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వస్కుల శంకర్, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల వరకు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాంబవ సంఘం నాయకులు నమిండ్ల ప్రభాకర్, పుల్ల వంశీ, అంగన్వాడి స్టాప్, ఆశ వర్కర్ సిబ్బంది, పాల్గొన్నారు.

# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన నేర్ధం భాస్కర్ గౌడ్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 12 :** ఉప్పల్ లోని బీరప్ప గడ్డ కేంద్రంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో అనే మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాలుపంచుకోవాలని, ఒక్క చిన్నారికి కూడ పోలియో చుక్కలు మిస్సవకుండా చూసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు అనురాధ, వారిని బృందం చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సినిమా



## అందుకే నా భర్తతో విడిపోయా.. బిగ్‌బాస్‌లోకి రావడానికి కారణమిదే: దివ్వల మాధురి

మూడో వైల్డ్ కార్డ్‌గా దివ్వెల మాధురి బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చింది దివ్వెల మాధురి. 'ఆకాశంలో ఆశల హరివిల్లు' అనే పాటతో ఎంట్రీ ఇచ్చిన ఆమె చిన్నప్పటి నుంచి తాను ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులను చెబుతూ ఎమోషనల్ అయ్యింది. 'ఇంటర్మీడియట్ లో ఉండగానే నాకు పెళ్లయిపోయింది. ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. కానీ మొదటి నుంచి భర్తతో నాకు అండర్ స్టాండింగ్ తక్కువ. అర్థం చేసుకోవడానికి చాలా ట్రై చేశాను. కానీ కుదర్లేదు. అందుకే మా ఆయనతో విడిపోవాల్సి వచ్చింది. గత నాలుగేళ్ల నుంచి మాత్రం శ్రీనివాస్ అంటే మాధురి, మాధురి అంటే శ్రీనివాస్‌గా జీవిస్తున్నాం. కానీ ప్రతిరోజూ సోషల్ మీడియాలో నా గురించి వస్తున్న కామెంట్స్ చూస్తుంటే చాలా ఇబ్బందిగా ఉంది. చివరికి నా కూతుళ్లను కూడా ట్రోల్ చేస్తున్నారు. జీవితంలో చాలా నెగెటివిటీని చూశాను. సమాజం ఒక వైపు, నేను మొత్తం ఒక వైపు అన్నట్లు సాగింది. నా గురించి నిజం తెలుసుకుంటారనే ఉద్దేశంతోనే బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెడుతున్నాను' అని చెప్పుకొచ్చింది మాధురి. ఈ సందర్భంగా ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో ఉన్న కంటెస్టెంట్స్ లో ఎవరు బెస్ట్ అని నాగార్జున మాధురిని ప్రశ్నించగా ఇమ్మాన్యుయేల్ బెస్ట్ అని ఆన్సరిచ్చింది. ఇక మిగిలిన వాళ్లందరూ మాస్కులు పెట్టుకుని ఉంటున్నారని చురకలు అంటించింది. కాగా మాధురికి గోల్డెన్ బజర్ పవర్ స్టోన్ ఇచ్చారు. దీనిని ఉపయోగించి ఓ ఎలిమినేషన్‌ని రద్దు చేసే అవకాశముంది అని నాగార్జున చెప్పాడు. అయితే దీనిని ఎప్పుడు ఉపయోగించాలన్నది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. తనపై ఉన్న నెగెటివిటీని పోగొట్టుకోవడానికే బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇస్తున్నానని మాధురి చెప్పుకొచ్చింది. మరి ఆమె లక్ష్యం ఏ మేర నెరవేరుతుందో చూడాలి.. లెట్స్ వెయిట్ అండ్ సీ.. అంతకు ముందు మాధురికి ఆల్ ద బెస్ట్ చెబుతూ ఓ వీడియోను రిలీజ్ చేశారు దువ్వాడ శ్రీనివాస్.





## ఖాళీ కడుపుతో ప్రతిరోజూ ఈ నీటిని తాగితే పుష్టిగా ఉంటారు..!

జీలకర్ర నీరు తాగడం అనేది జీర్ణక్రియ నుండి బరువు తగ్గడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సహజ నివారణ. జీలకర్ర నీరు ఎందుకు ప్రయోజనకరంగా ఉంటుందో , దానిని త్రాగడానికి సరైన సమయం ఏమిటి, దానిని ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది %-% జీలకర్ర నీరు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది .

బరువు తగ్గడంలో సహాయపడుతుంది %-% జీలకర్ర నీరు జీవక్రియను పెంచుతుంది. శరీరంలో నిల్వ ఉన్న అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆకలిని కూడా నియంత్రిస్తుంది. బరువు తగ్గడాన్ని వేగవంతం చేస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది %-% జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుంది.

చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది %-% జీలకర్ర నీరు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

చర్మానికి మేలు చేస్తుంది: జీలకర్ర నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మాన్ని స్పష్టంగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. ఇది మొటిమలు, ముడతలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

రక్తహీనతను నివారిస్తుంది %-% జీలకర్ర ఇనుముకు మంచి మూలం. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ మొత్తాన్ని పెంచుతుంది. ఇది రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది.



## నిలబడి నీళ్లు తాగితే మీ పొట్టలో ఏం జరుగుతుందో తెలిస్తే షాకే..

మన శరీరానికి నీళ్లు తాగడం ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. నీళ్లు బాడీని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా అవయవాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. అయితే నీరు తాగేటప్పుడు పాటించాల్సిన పద్ధతిపై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నిలబడి నీళ్లు తాగకూడదు అనే నియమం గురించి తరచుగా వింటుంటాం. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లపై ప్రత్యక్ష ప్రభావం ఉంటుందని భావిస్తారు. దీని వెనుక ఉన్న నిజం ఏమిటో, నిలబడి నీరు తాగడం వల్ల నిజంగా ఏ నష్టాలు కలుగుతాయో తెలుసుకుందాం.మోకాళ్లపై ప్రభావం కేవలం అపోహేనా..?

ప్రముఖ డైటీషియన్ జుహి అరోరా తన సోషల్ మీడియాలో ఈ విషయంపై స్పందించారు. ఆమె అభిప్రాయం ప్రకారం.. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లు దెబ్బతింటాయి లేదా ఇతర కీళ్లపై ప్రభావం చూపుతుందనే ఆలోచన ఒక అపోహ మాత్రమే. నిలబడి తాగేటప్పుడు నీరు అన్నవాహిక ద్వారా నేరుగా కడుపులోకి వేగంగా వెళుతుంది. దీనికి మోకాళ్లపై ప్రత్యక్ష సంబంధం లేదు. కొంతమంది తొందరపడి నిలబడి నీరు త్రాగినప్పుడు అజీర్ణం లేదా అసౌకర్యానికి గురికావచ్చు.

నిలబడి నీరు త్రాగడం వల్ల కలిగే 5 ప్రధాన నష్టాలు

నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లకు నేరుగా హాని కలగకపోయినా.. ఇది జీర్ణవ్యవస్థ, మూత్రపిండాలపై ఖచ్చితంగా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయుర్వేదం, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు:

జీర్ణక్రియ దెబ్బతింటుంది: నిలబడి నీరు త్రాగితే, నీరు అన్నవాహిక ద్వారా వేగంగా కడుపులోకి వెళుతుంది. ఈ వేగం జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల అజీర్ణం లేదా గ్యాస్ సమస్యలు రావొచ్చు.

కీళ్ల నొప్పులకు కారణం: నిలబడి తాగినప్పుడు అది సిరలపై ఒత్తిడి తెస్తుంది. కాలక్రమేణా కీళ్లలో ద్రవం పేరుకుపోవడం లేదా ద్రవ సమతుల్యత దెబ్బతినడం వల్ల భవిష్యత్తులో కీళ్ల నొప్పులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

మూత్రపిండాలపై ప్రభావం: నిలబడి నీరు త్రాగితే అది ఫిల్టర్ కాకుండా వేగంగా కడుపులోకి వెళ్లిపోతుంది. దీనివల్ల నీటిలోని మలినాలు మూత్రాశయంలో పేరుకుపోతాయి. ఇది మూత్రపిండాల పనితీరును దెబ్బతీసి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల

## ఢిల్లీ టెస్ట్‌లో కరీబియన్ల పోరాటం.. సెంచరీకి చేరువలో క్యాంప్‌బెల్..

భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు అద్భుతంగా పోరాడుతోంది. టీమిండియా బౌలర్లు మొదటి ఇన్నింగ్స్‌లో విండీస్‌ను తక్కువ స్కోర్‌కే ఆలౌట్ చేసి ఫాలోఆన్ ఆడవలసిందిగా ఆదేశించినప్పటికీ, కరీబియన్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్‌లో గట్టిగా నిలబడ్డారు. ముఖ్యంగా ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ సెంచరీకి చేరువ కావడం, షై హోప్ హాఫ్ సెంచరీతో రాణించడం విండీస్‌కు ఊపిరి పోసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ జట్టు 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. అయితే, ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవడానికి విండీస్‌కు ఇంకా 97 పరుగులు అవసరం.మూడో రోజు వెస్టిండీస్ జట్టు 140/4 స్కోరుతో తమ మొదటి ఇన్నింగ్స్‌ను కొనసాగించింది. అయితే, ఏ ఒక్క బ్యాట్స్‌మెన్ కూడా పెద్ద స్కోరు చేయలేకపోవడంతో,




మిగిలిన 6 వికెట్లను కోల్పోవడానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 248 పరుగులకే ముగిసింది. టీమిండియాకు 270 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. దీంతో భారత కెప్టెన్ వెస్టిండీస్‌ను ఫాలోఆన్ ఆడవలసిందిగా కోరాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శన చేసి 5 వికెట్లు పడగొట్టాడు.

రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ కౌంటర్ అటాక్

రెండో ఇన్నింగ్స్‌లో విండీస్‌కు శుభారంభం దక్కలేదు. కేవలం 35 పరుగులకే 2 వికెట్లు కోల్పోవడంతో టీమిండియా సులభంగా ఇన్నింగ్స్ విజయం సాధిస్తుందనిపించింది. కానీ, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జాన్ క్యాంప్‌బెల్, షై హోప్ కలిసి భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరి జోడీ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచి, భారత బౌలర్లకు చెమటలు పట్టించింది.

జాన్ క్యాంప్‌బెల్ సెంచరీకి అతి చేరువలో 87 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. షై హోప్ మరో ఎండ్‌లో నిలకడగా ఆడి 66 పరుగులు చేశాడు. ఈ జోడీ ఇప్పటివరకు 138 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. వీరి పోరాటం కారణంగానే వెస్టిండీస్ జట్టు మళ్లీ మ్యాచ్‌లో నిలబడగలిగింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు.

ఇంకా 97 పరుగులు చేయాలి

మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ స్కోరు 173/2. ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవడానికి వెస్టిండీస్‌కు ఇంకా 97 పరుగులు అవసరం. టీమిండియా నాలుగో రోజు ఉదయం మిగిలిన 8 వికెట్లను త్వరగా పడగొట్టి 97 పరుగుల లోపే విండీస్‌ను ఆలౌట్ చేయగలిగితే, మరో ఇన్నింగ్స్ విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఇంతకుముందు జరిగిన అహ్మదాబాద్ టెస్టులో భారత్ 140 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.



Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com